## రైతులు తొందరపడి విత్తనాలు వేయద్దు

పెంచికల్ పేట్,జూన్19 : రైతులు తొందరపడి విత్తనాలు నాటవద్దని ఏడీఏ రాజుల నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నైరుతి రుతుపవనాల రాక ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉండడంతో రానున్న రెండు, మూడు రోజులు ఎండలు, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అందువలన పొడిదుక్కుల్లో పత్తి విత్తనాలు నాటవద్దని, రెండు మంచి వర్షాలు 60 ఎంఎం కురిసిన తర్వాత భూమి చల్లబడి అనుకూలంగా మారిన తర్వాత విత్తనాలు వేసుకోవాలని సూచించారు. పొడి దుక్కుల్లో పత్తి విత్తనాలు వేస్తే వేడికి మొలకెత్తకుండా చనిపోతాయని పేర్కొన్నారు. జూలై 15 తర్వాత వర్షాల పరిస్థితికి అనుకూలంగా విత్తనాలు నాటుకోవాలని సూచించారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారి సెల్ నంబర్ 9494775593 లో సంప్రదించాలని సూచించారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి



మొర్లిగూడలో ఓటరు నమోదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ శారద

పెంచికల్ పేట్,జూన్19 : 18 ఏళ్లు ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ శారద అన్నారు. మండలంలోని జిల్లెడ, మొర్లిగూడ గ్రామాల్లో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20 తేదీ వరకు 18 సంవత్సరాలు పై బడిన వారు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో యువకులు మధుకర్, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ శ్రీరామారావు

దహెగాం, జూన్ 19 : మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ మల్లేశ్ (దహెగాం) రూ 17 వేలు, పీ లావణ్య (చిన్నగుడిపేట), రూ 60 వేలు, ఎస్ రమేశ్(చిన్నగుడిపేట) రూ 18 వేలు,ఈ జనార్దన్ (చిన్నగూడపేట) రూ.13 వేలు, టీ వెంకటేశ్ (పీపీరావు కాలనీ) రూ. 60 వేల చొప్పున మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రసాద్‌రాజు, నాయకలు పుప్పాల సంతోష్, ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుల ఆర్థిక సహాయం

దండేపల్లి, జూన్19 : మండలంలోని వెల్గనూర్‌కు చెందిన చుంచు గంగన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడికి మిత్రులు (2005–06లో పదో తరగతి బ్యాచ్) అండగా నిలిచారు. దవాఖాన ఖర్చుల కోసం రూ.20వేల ఆర్థిక సయం అందించి ఔదార్యం చాటుకున్నారు.

## 22న మినీ జాబ్ మేళా

మంచిర్యాల అర్బన్, జూన్ 19 : ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో గల ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 22న మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకట రమణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉజ్వల థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలో ఐదు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, 15 బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్, మూడు కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేటలో ఖాళీగా ఉన్నాయని, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





కౌటాల : మండల కేంద్రంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ విశ్వనాథ్, సీఐ సాదిక్ పాషా

కాగజ్‌నగర్ : ఎస్సీ బాలికల వసతి గృహంలో మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ కార్పొరేషన్ డివిజన్ మేనేజర్ శ్రావణి

# ఊరూరా ‘హరిత’ సంబురం

- ఉత్సాహంగా కార్యక్రమం
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

కాగజ్‌నగర్, జూన్ 19: పట్టణంలోని త్రిశూల్ పహాడ్‌పై గల ఎస్సీ బాలికల వసతి గృహంలో సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డివిజన్ మేనేజర్ శ్రావణి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పేపర్ మిల్లు డీజీఎం సురేందర్, ప్లాంటేషన్ మేనేజర్ జలపతి, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం రాకేశ్, వసతి గృహం వార్డెన్ డీ చందన, సిబ్బంది పాల్గొన్నారు.

### సిర్పూర్(టీ) మండలంలో..

సిర్పూర్(టీ), జూన్ 19 : మండలంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌటాల సీఐ సాదిక్ పాషా, సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్, గొల్లవాడ కాలనీలో సర్పంచ్ తఫీమా పర్వీన్, చీలపల్లి గ్రామంలో సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుహేల్ అహ్మద్, మండల కో ఆప్షన్ సభ్యుడు కీజర్ హుస్సేన్, ఈవో కృష్ణమూర్తి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కౌటాల మండలంలో..

కౌటాల, జూన్ 19 : మండలకేంద్రంలోని మెగా పల్లె ప్రకృతి వనంతో పాటు ఆయా గ్రామాల్లో రోడ్లకిరువైపులా, కార్యాలయాలు, తదితర చోట్ల మొక్కలు నాటారు. అదే విధంగా మండలంలోని 20 పంచాయతీల్లో సర్పంచ్‌లు మొక్కలు నాటి హరితవిప్లవం గురించి వివరించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి గ్రామాలను హరిత వనంలా మార్చాలని ఎంపీపీ విశ్వనాథ్, సీఐ సాదిక్ పాషా సూచించారు. ఎంపీడీవో నస్రుల్లాఖాన్, తహసీల్దార్ సాయన్న, ఏపీవో పూర్ణిమా, ఏపీఎం వెంకటరమణ, ఎంపీవో మౌనిక, ఎఫ్‌బీవో ప్రభాకర్, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### చింతలమానేపల్లి మండలంలో..

చింతలమానేపల్లి , జూన్ 19 : మండలకేంద్రంతో పాటు బాలాజీ అన్‌కోడ, గంగాపూర్, కర్జెల్లి, రవీంద్రనగర్–1,2, బాబాపూర్, ఆడెపెల్లి, కోర్సిని, బూరెపల్లి, కోయపల్లి గ్రామాల్లో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎంపీవో సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ముస్క్యార్‌అలీ, ఎంఈవో సోమయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మారుతి, హెచ్‌ఎం దేవాజీ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




బెజ్జూర్ : మండల కేంద్రంలో మొక్క నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### బెజ్జూర్ మండలంలో..



దహెగాం : కల్వాడలో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ శ్రీరామారావు

బెజ్జూర్, జూన్ 19 : మండలవ్యాప్తంగా హరితోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలలు, కార్యాలయాలు, తదితర చోట్ల మొక్కలు నాటారు. అనంతరం జడ్పీటీసీ పంద్రం పుష్పలత మాట్లాడుతూ మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయడంతో పాటు వర్షాలు కురిసే వరకు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా క్రమం తప్పకుండా నీళ్లు పట్టాలన్నారు. ఎంపీడీవో మాధవి, ఎంపీవో రమేశ్ రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఉపాధిహామీ ఏపీవో చంద్రయ్య, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు కోండ్ర నరేందర్ గౌడ్, జాహిద్ హుస్సేన్, రంగు సురేశ్ గౌడ్, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఎఫ్‌బీవోలు, ఎఫ్ఏలు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

పెంచికల్ పేట్,జూన్ 19 : మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని తహసీల్దార్ సరిత, ఎంపీడీవో గంగాసింగ్ అన్నారు. మండలకేంద్రంలోని నూతన పోలీస్ స్టేషన్, కేజీబీవీ, ధరణి కార్యాలయ ఆవరణల్లో హరితోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామపంచాయతీలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కావ్య, ఎంపీటీసీ రాజన్న, ఎస్ఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ గంగారం, ఆర్ఐ సురేశ్, ఏఈవో లావణ్య, జడ్పీ హెచ్‌ఎం భాను ప్రకాశ్ , పీఈటీ శ్రీధర్, కేజీబీవీ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### దహెగాం మండలంలో..

దహెగాం, జూన్ 20 : మండలంలోని ఊరూరా హరితోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. కల్వాడ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు పెచడం బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, ఏపీవో కల్పన, ఆయ గ్రామాల సర్పంచ్‌లు కార్యదర్శులుఉ పాల్గొన్నారు.



సిర్పూర్(టీ) పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ రమేశ్



చింతలమానేపల్లి : మొక్కలు నాటుతున్న ఎంపీపీ డుబ్బుల నానయ్య



పెంచికల్ పేట్ : పోలీస్‌స్టేషన్ ఎదుట మొక్కలతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు